
ఆంధ్రజ్యోతి



నంద్యాల
జిల్లా వార్తలు 3
సోమవారం 13 జనవరి 2025



భక్తుల చెంతకు భగవంతుడు





ఆళ్లగడ్డ(శిరివెళ్ల), జనవరి 12(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లోని నవనారసింహ క్షేత్రాల్లో ఒక్కటైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు. అత్యంత శక్తివంతుడైన నారసింహస్వామి ప్రతి ఏటా మండలం రోజుల పాటు గ్రామాలబాట పడతారు. నల్లమల కొండల్లో కొలువైన నారసింహుడు తన కల్యాణానికి రావాలంటూ భక్తులందరినీ స్వయంగా తానే ఆత్మీయంగా ఆహ్వానం పలుకుతారు. ఈ ఆత్మీయ ఆహ్వాన యాత్రలో భాగంగా శ్రీవారు భక్త ప్రహ్లాదుడితో కలిసి 41 రోజుల పాటు 33 గ్రామాల్లో పర్యటిస్తారు. చెంచులక్ష్మితో తనకు జరగబోయే కల్యాణానికి హాజరు కావాలంటూ గ్రామ గ్రామాన పర్యటన చేసే పార్వేట ఉత్సవం సంక్రాంతి మరుసటి రోజు 15వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. దాదాపు 600 సంవత్సరాల నుంచి ఈ అపురూప ఆచారం కొనసాగుతోంది.


అశేష జనసందోహం మధ్య పార్వేటకు బయలుదేరుతున్న స్వామివారి ఉత్సవ పల్లకి

- 15 నుంచి అహోబిలం పార్వేట ఉత్సవాలు
- తన వివాహానికి ఆహ్వానిస్తూ భక్తుల వద్దకు అహోబిలేశుడు
- 45 రోజుల పాటు 32 గ్రామాల్లో శ్రీవారి పర్యటన
- 600 ఏళ్లుగా కొనసాగుతున్న ఆచారం

వైష్ణవ క్షేత్రాల్లో అహోబిలం ఆలయానికి ప్రాచీన, ఘనమైన చరిత్ర ఉంది. నారాయణుడు ఉగ్రనరసింహుడి అవతారంలో హిరణ్యకశిపుడిని చీల్చి చెండాడిన క్షేత్రం ఇదేనని పురాణ గాథ. స్వామి ఉగ్రరూపాన్ని చూసిన దేవతలు 'అహో..బలం..' అంటూ పొగిడినందుకే ఈ క్షేత్రానికి అహోబలం అని పేరు వచ్చిందని, అదే కాలక్రమంలో అహోబిలంగా మారిందని చెబుతారు. హిరణ్య కశిపుని సంహారం అనంతరం నరసింహస్వామి అహోబిలం కొండల్లో తిరుగుతూ తొమ్మిది ప్రదేశాల్లో జ్వాలా, అహోబిల, ఉగ్ర, మలోల, కారంజ, భార్గవ, యోగానంద, ఛత్రవట, పావన నరసింహ రూపాల్లో వెలసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. అందుకే ఇది నవ నారసింహ క్షేత్రంగా పేరొందింది. ఎగువ అహోబిలంలో స్వామివారు జ్వాలా నరసింహస్వామిగా, దిగువన ప్రహ్లాదవరదస్వామిగా కొలువై పూజలందుకుంటున్నారు. ఏటా మకర సంక్రాంతి పర్వదినాన ఎగువ అహోబిలంలోని జ్వాలా నరసింహ స్వామి పల్లకిలో కొలువై గర్భగుడి నుంచి వెలుపలికి వేంచేసి దిగువ అహోబిలం చేరుకుంటారు. అక్కడ జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాదవరదస్వామి ఒకే పల్లకిలో కొలువు దీరుతారు. ఉత్సవ పల్లకి పార్వేటకు బయలుదేరే ముందు స్వామివార్లకు ఎదురుగా అన్నం రాసిగా పోసి అన్నకూటోత్సవం, కుంభహారతి నిర్వహిస్తారు. 45 రోజుల పాటు కొనసాగే పార్వేట ఉత్సవాల్లో స్వాములకు సరిపడే ఆహారాన్ని ఇద్దరు ఉత్సవమూర్తులకు నివేదిస్తారు. అనంతరం ఒకే పల్లకిలో కొలువైన స్వామివార్ల పల్లకికి చెంచులు పూజలు నిర్వహించి బాణాలు సంధించడంతో పార్వేట మహోత్సవం ప్రారంభమవుతుంది. చెంచులు విల్లంబులు చేతపట్టి సంప్రదాయ నృత్యాలతో అలరిస్తారు. అదేరోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మండలం రోజులు నరసింహ స్వామి దీక్ష తీసుకుంటారు. కొలిచిన వారికి కొంగుబంగారమైన తమ ఇష్టదైవం తమ చెంతకే వచ్చి దర్శనభాగ్యం కలిగిస్తుండడంతో ప్రజలు భక్తిశ్రద్ధలతో పార్వేట ఉత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి పార్వేట పల్లకి గ్రామంలోని తెలుపు వద్ద కొలువైన రోజే ఆ గ్రామస్థులకు నిజమైన పండుగ. ఊరంతా ఐకమత్యంగా తరలివచ్చి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

మిగతా 5వపేజీలో...


స్వామివార్లకు అన్నకూటోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



పోస్టింగ్ కోసం పైరవీలు

నంద్యాల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సస్పెండ్ అయిన ఐదు రోజులకే తిరిగి పోస్టింగ్ కోసం పైరవీలు. అది కూడా సస్పెండ్ అయిన స్థానానికి రావాలని తీవ్ర ప్రయత్నాలు. ఇప్పుడిదే హాట్ టాపిక్‌గా మారింది. అధికారులు చర్యలు తీసుకున్న వెనువెంటనే పోస్టింగ్ కోసం పైరవీలు మొదలు పెట్టడం చర్చనీయాంశమైంది. నాలుగు రోజుల కిందట నంద్యాల సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. కోర్టు వివాదంలో ఉన్న ఓ ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారన్న అభియోగాల నేపథ్యంలో ఆయనపై అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే సస్పెండ్‌కు గురై సరిగ్గా ఐదు రోజులు కూడా గడవకముందే సదరు అధికారి పోస్టింగ్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టడం చర్చగా మారింది. ఇందుకు పెద్దఎత్తున సిఫార్సులు చేయించడంతోపాటు ఆమ్యామ్యాలు చెల్లించేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది.



ఆశాఖ వర్గాల్లో జోరుగా చర్చ...

సదరు సబ్ రిజిస్ట్రార్ సస్పెండైన తరువాత ఆ స్థానానికి ఎవరినీ నియమించలేదు. జాయింట్-2తోనే నెట్టుకొస్తున్నారు. నిత్యం బిజీగా ఉండే నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇంకా అధికారిని నియమించలేదు. ఇదే అదునుగా భావించి సదరు అధికారి తమదైన శైలిలో పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తన సస్పెన్షన్‌పై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుని మరీ పోస్టింగ్ పొందాలని యోచిస్తున్నట్లు సమచారం.

ఆదాయ వనరుగా ఎనీవేర్ రిజిస్ట్రేషన్..!

గతంలో ఈయన ఆళ్లగడ్డలో పని చేస్తున్న సమయంలో నంద్యాలలోని ఎన్జీఓ కాలనీకి చెందిన ఓ స్థలంతోపాటు సుమారు 40 రిజిస్ట్రేషన్లను బేతంచెర్లలో ఎనీవేర్ కింద రిజిస్ట్రేషన్లు చేశారని తెలిసింది. ఇందుకు భారీగా డబ్బు దండుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జరిగిన బదిలీల్లో సైతం జిల్లాలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను బట్టి ఒక్కో కార్యాలయానికి ఒక్కో లెక్క ప్రకారం పెద్దఎత్తున వసూలు చేసి బదిలీలు చేయించారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓ డ్రైవర్‌ను అడ్డుగా పెట్టుకుని వసూళ్లకు పాల్పడ్డారని తెలిసింది.

- సస్పెండైన చోటికే రావాలని ప్రయత్నాలు
- ఉన్నతాధికారుల వద్దకు సిఫార్సులు
- ఆ అధికారి తీరుపై సబ్ రిజిస్ట్రార్ శాఖలో చర్చ

ఉన్నతాధికారుల వద్దకు సిఫార్సులు..

ఉమ్మడి జిల్లాలో ఎక్కువ కాలం పని చేయడంతోపాటు నంద్యాల లోకల్ కావడంతో పార్టీలతో సంబంధం లేకుండా నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎవరైనా బదిలీ చేయాలన్నా.. ఎవరితోనైనా పని చేయించుకోవాలన్నా సదరు సబ్ రిజిస్ట్రార్‌ను కలిసి ఇట్టే పని పూర్తవుతుందనే ప్రచారం ఉండేది. ఈ క్రమంలోనే ఇప్పుడు తన పోస్టింగ్ కోసం ఆ అధికారి ఇటు శాఖలోని ఉన్నతాధికారులు.. అటు ప్రజాప్రతినిధుల సిఫార్సులు చేయిస్తున్నట్టు తెలుస్తోంది.


ఉన్నతాధికారులకు నివేదించాం

పోస్టింగ్ కోసం ప్రయాత్నాలు చేస్తున్నారనే విషయం మాకు తెలియదు. ఖాళీ అయిన స్థానంలో ఎవరైనా నియమించమని ఉన్నతాధికారులకు నివేదించాం. తప్పు చేశారని రుజువు కావడంతో సదరు అధికారిని సస్పెండ్ చేశాం. భవిష్యత్‌లో ఉన్నతాధికారుల నుంచి ఏమి ఆదేశాల వస్తే అవి పాటిస్తాం. మా కెందుకు సమస్య అని ఉన్నతాధికారులకు నివేదించాం.

- కళ్యాణి, డీఐజీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ

సంక్రాంతి కొత్త వెలుగులు నింపాలి: మంత్రి బీసీ




మాట్లాడుతున్న మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఎండీ ఫరూక్

బనగానపల్లె, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, బనగానపల్లె నియోజక వర్గం ప్రజలకు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. రైతులకు పంటలు బాగా పండి భోగభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు సహకారంతో సంక్రాంతి పర్వదినం నుంచి రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథరెడ్డి నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రముఖుల శుభాకాంక్షలు

నంద్యాల కల్చరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా, జేసీ విష్ణుచరణ్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ప్రజలందరూ మకర సంక్రాంతి పర్వదినాలు భక్తిశ్రద్ధలతో జరపుకోవాలన్నారు. సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో నిత్యనూతన వెలుగులు నింపి, ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, చిరునవ్వులతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు.

మరబోట్లు తిప్పితే సీజ్ చేస్తాం

కొత్తపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం సంగమేశ్వరంలోని కృష్ణానదిలో తెలంగాణ రాష్ట్రం కొల్లాపూర్ మండలం సింగోటం జాతర సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి కృష్ణానదిలో మరబోట్లు తిప్పితే సీజ్ చేస్తామని తహసీల్దార్ ఉమారాణి, ఎస్ఐ ఎం. కేశవ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని సింగోటం లక్ష్మీనరసింహస్వామి తిరుణాల జరుగుతుందన్నారు. ఈ తిరుణాలకు రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల నుంచి సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో మరబోట్లపై అధిక సంఖ్యలో భక్తులు, సందర్శకులను తిప్పితే కఠిన చర్యలు తప్పవని, మరబోట్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు.

సంక్రాంతి శోభ

- నేడు భోగి వేడుక



ఆత్మకూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): హిందూ మత విశ్వాసాల ప్రకారం సూర్యభగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని మకరసంక్రాంతి అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. సోమవారం రోజున భోగి పండుగకు ప్రజలు ఘనంగా నిర్వహించుకోనున్నారు. తెల్లవారుజామున భోగి మంటలు వేసి, అందులో పాత వస్తువులు కాల్చివేస్తారు. గత స్మృతులకు సెలవు పలికి, నవ్యతతో కూడిన జీవితాన్ని ఈ వేడుక నుంచి ప్రారంభించాలని, భోగి మంటల ద్వారా నవ్యక్రాంతిని అందుకోవాలనే అర్థం ఇందులో ఇమిడి ఉంది. భోగిపండుగ రోజున పిల్లలకు రేగుపండ్లు, పూలతో తలమీద పోస్తారు. ఇందువల్ల ప్రకృతి నుంచి సంభవించే ఎలాంటి కీడు తమ పిల్లలపై పడకూడదని తల్లిదండ్రులు భోగి మంటల వద్ద దైవాన్ని ప్రార్థిస్తారు. మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ వేడుకలకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు.

భృంగి వాహనంపై శ్రీశైలేశుడు

- బ్రహ్మోత్సవాల సందడిలో శ్రీగిరి
- ఉత్సవం ఎదుట చెంచుల కోలాహలం






రాక్షస సంహార ప్రదర్శన


ఆలయం ఎదుట భృంగివాహనంపై ఆదిదంపతుల విహారం

శ్రీశైలం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి):శ్రీశైలం మహాక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పంచాహ్నిక దీక్షతో ఏడురోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో రెండో రోజు ఆదివారం లోకకళ్యాణం కోసం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు జరిపించారు. అనంతరం చండీశ్వర స్వామికి రుద్ర పారాయణాలు, చతుర్వేద పారాయణాలు చేశారు. సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు భృంగి వాహన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను భృంగి వాహనంపై ఆసీనులను చేసి అర్చకులు, వేదపండితులు విశేష పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ ఆలయం వెలుపలకు తోడ్కొని వచ్చి పురవీధుల్లో గ్రామోత్సవం కోలాహలంగా నిర్వహించారు. ఉత్సవం ఎదుట కళాకారులు, డప్పు వాయిద్యాలు, కళాకారుల శంఖు, డమరుక నాదాలు, చెంచుల నృత్యాల సందడి భక్తులను ఆకట్టుకున్నాయి.

నేడు కైలాస వాహన సేవ

సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు సోమవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు కైలాస వాహన సేవ నిర్వహిస్తారు.





భక్తుల చెంతకు భగవంతుడు



ఉత్సవమూర్తులకు హారతి ఇస్తున్న మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ (ఫైల్)

(3వ పేజీ తరువాయి)

45 రోజులు.. 32 గ్రామాల్లో..

హిరణ్య కశిపుడిని వధించిన తర్వాత మహావిష్ణువు ఉగ్రరూపంతోనే అడవుల బాట పడతారు. ముక్కోటి దేవతలు ప్రార్థించినా నరసింహ రూపం వీడ లేదు. అడవుల్లో చెంచు లక్ష్మి చేతి స్పర్శతో శాంతించి నరసింహస్వామి ఆమెనే వివాహమాడారు. అందుకే ఆలయం నుంచి శ్రీవారు ప్రతి ఏటా మండలం రోజులు బయల్దేరి స్వయంగా 'కల్యాణానికి రండి..' అని ప్రజలను ఆహ్వానిస్తారు. అహోబిలేశుడి పార్వేట పల్లకి నియోజకవర్గంలోని ఆళ్లగడ్డ, రుద్రవరం, ఉయ్యాలవాడ మండలాల్లోని 32 గ్రామాల్లో 45 రోజులపాటు కొనసాగుతుంది. గ్రామాల్లో ఆనవాయితీగా వస్తున్న తెలుపులను ప్రత్యేకంగా అలంకరించి స్వామివార్ల ఉత్సవ పల్లకిని కొలువుంచి భక్తులకు దర్శనభాగ్యం కలిగిస్తారు. ఈ నెల 15వ తేదీన దిగువ అహోబిలం నుంచి ప్రారంభమయ్యే పార్వేట ఉత్సవం మొదట ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె గ్రామానికి చేరుకుంటుంది. చివరగా ఫిబ్రవరి 27వ తేదీ రాత్రి ఉత్సవ పల్లకిని రుద్రవరం నుంచి గండ్లేరు దగ్గర రహదారిపైకి తీసుకువస్తారు. అక్కడ ఉదయం వరకు స్వామివార్లు సేద తీరుతారు. 28వ తేదీ ఉదయం స్వామివారి పల్లకి దిగువ అహోబిలంలోని మఠంకు చేరుకుంటుంది. అనంతరం పల్లకిని ఆలయ ప్రదక్షిణగా గర్భగుడి సమీపంకి తీసుకొస్తారు. ఆగమశాస్త్రం ప్రకారం అక్కడ సంప్రోక్షణ నిర్వహిస్తారు. గ్రామాల్లో పర్యటించిన సమయంలో కలిగిన దోషాల ప్రాయశ్చిత్తం కోసం 108 కళశాలతో అభిషేకం, లఘు సంప్రోక్షణం, కుంభప్రోక్షణ నిర్వహించి గర్భాలయంలోకి తీసుకొస్తారు. అదేరోజు సాయంత్రం జ్వాలా నరసింహస్వామి ఎగువ అహోబిలం చేరుకుంటారు. అనంతరం ఫాల్గుణ శుద్ధ పంచమి నుంచి పౌర్ణమి వరకు ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాల్లో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఏకాదశి పర్వదినాన ఎగువ అహోబిలంలో, ద్వాదశిన దిగువన స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవ వేడుకలను కన్నులపండువగా నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి సైతం భక్తులు తరలివచ్చి బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారు.

ఆచార వ్యవహారాలకు ప్రతీక



అహోబిలం పార్వేట ఉత్సవం ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచింది. దేవుడు స్వయంగా కొండ దిగి భక్తుల వద్దకు వెళ్లి దర్శనమిచ్చే విశేషమైన ఆచారం అహోబిలంలో మాత్రమే ఉంది. దుష్ట రక్షణ, శిష్ట రక్షణ, లోక కల్యాణార్థం జ్వాలా, ప్రహ్లాదవరదస్వామి పల్లకిలో కొలువై ఊరూరా పర్యటిస్తారు. ప్రజలు పార్వేట ఉత్సవాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తారు. స్వామివార్ల ఉత్సవ పల్లకికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు పలుకుతారు.

- కిడాంబి వేణుగోపాలన్, ఆలయ ప్రధాన అర్చకుడు, అహోబిలం



విల్లంబులు చేతబట్టి సంప్రదాయ నృత్యం చేస్తున్న మహిళలు



గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

అలనాటి జ్ఞాపకాల తలపోత

- ఉద్వేగభరితంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఎమ్మిగనూరు పాఠశాల, కళాశాల 75 వసంతాల సందడి

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరుటౌన్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆ పాఠశాలలో, కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు దశాబ్దాల తర్వాత కలసి అలనాటి అనుభూతులను తలపోసుకున్నారు. మధ్య వయస్సులోకి, వృద్ధాప్యంలోకి వచ్చిన పూర్వ విద్యార్థులు తాము చదివిన విద్యా సంస్థ 77 వసంతాల సందర్భంగా కలుసుకున్నారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఉద్వేగాలతో ఆదివారం ఆ ప్రాంగణమంతా వెల్లువెత్తింది.

ఎమ్మిగనూరు పట్టణంలో 75ఏళ్ల క్రితం ఆవిర్భవించిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఉత్సవాలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు పాఠశాల, కళాశాలలో చదివి దేశవిదేశాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వేలాది మంది విద్యార్థులు తరలి వచ్చారు. ఉత్సవాలు ప్రారంభానికి ముందు పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున కళాశాల నుంచి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి చేనేత పిత పద్మశ్రీ మాచాని సోమప్పకు పూలమాలలు వేసి నివాళి అర్పించి బాణసంచా పేల్చారు. వేడుకలకు హాజరైన ప్రముఖులు పారిశ్రామికవేత్త ఎమ్మార్ గంగాధర్, మాచాని జగదీష్, మాచాని రఘునాథ్, కేఎస్‌పీ శివన్న, ప్రముఖ రాజకీయనాయకుడు, టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, డీఆర్‌డీవో శాస్త్రవేత్త యుగంధర్, రిటైర్డు ఐజీ నరసింహారెడ్డి, నలంద విద్యాసంస్థల అధినేత మహానందయ్య, వైష్ణవి కళాశాలల అధినేత గడిగెలింగప్ప, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులుతో పాటు పలువురు ప్రముఖులను వేదికపైకి పిలిచి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు తమకు విద్యనేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువలు కప్పి ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా కొంతమంది పూర్వ విద్యార్థులు తమ పాఠశాల, కళాశాల అభివృద్ధికి విరాళాలను ప్రకటించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



ప్లాటినంజూబ్లీ వేడుకలకు హాజరైన పూర్వ విద్యార్థులు

ఇలాంటి వేడుక ఐదేళ్లకు ఒకసారి చేస్తే బాగుంటుంది



1980-82 మధ్య కాలంలో ఈ కళాశాలలో చదివాను. వివాహం తర్వాత ప్రొద్దుటూరులో స్థిరపడ్డా. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిపితే బాగుంటుంది.

- సుచిత్రకుమారి, ఉపాధ్యాయురాలు, ప్రొద్దుటూరు,

ఈ కళాశాల నాకు నాయకత్వ లక్షణాలు నేర్పింది



ఈ కళాశాల నాకు నాయకత్వ లక్షణాలు నేర్పింది. అందువల్లే నేను ఈరోజు రాజకీయ రంగంలో రాణిస్తున్నాను.

- పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మిగనూరు

ఇలా వస్తానని అనుకోలేదు..



దాదాపు 60ఏళ్ల క్రితం చదివిన మా పాఠశాల, కళాశాలకు మళ్లీ ఇప్పుడు రావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నేను చదివిన పాఠశాలకు మరలా ఇలా వస్తానని ఎన్నడూ అనుకోలేదు.

- నరసింహారెడ్డి, రిటైర్డు ఐజీ

క్రమ శిక్షణతోనే ఈ స్థాయికి చేరుకోగలిగాను



మేము చదువుతున్న ఆ కాలంలో ఎంతో నాణ్యమైన విద్య మాకు అందింది. టీచర్లు క్రమశిక్షణ నేర్పించడం వల్ల ఈ స్థాయికి రాగలిగాను.

- ఎమ్మార్ గంగాధర్, ప్రముఖ పారిశ్రామిక వేత్త, నెల్లూరు

నా గురువుల వల్లే..



నేను 1982 నుంచి 87 వరకు ఈ పాఠశాలలోనే చదివాను. గురువులు నేర్పిన విద్య వల్లనే ఈ స్థాయికి ఎదిగాను.

- డాక్టర్ యుగంధర్, డీఆర్‌డీవో శాస్త్రవేత్త, హైదరాబాదు

ఆనందంగా ఉంది



40ఏళ్ల క్రితం ఈ పాఠశాలలో చదువుకున్నా. ఎక్కడో పులివెందులలో స్థిరపడిపోయినా ఇన్నేళ్లకు అందరం కలుసుకోవడం ఆనందంగా ఉంది.

- వసంత, ప్రైవేటు పాఠశాల హెచ్.ఎం. పులివెందుల

హైవేలో దొంగతనం

- వాహనంపై ఉన్న 12 బ్యాగులు, రూ.70 వేలు అపహరణ
- పోలీసులకు భక్తుల ఫిర్యాదు

మహానంది, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): వాహనంపై ఉన్న 12 బ్యాగులు, అందులో ఉన్న రూ.70 వేలు శనివారం తెల్లవారుజామున కడప- కర్నూలు హైవేలో చోరీకి గురైనట్లు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నాగూరు ప్రాంతానికి చెందిన అయ్యప్ప భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలివీ.. కేరళ అయ్యప్ప స్వామి యాత్రలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన బాబుల్‌రెడ్డితో పాటు మరో 10 మంది ఒక వాహనాన్ని అద్దెకు తీసుకొని ఈనెల 5 వతేది బయలు దేరారు. యాత్రల్లో భాగంగా తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు నుంచి శుక్రవారం తిరుగు పయనమయ్యారు. అయితే మహానంది క్షేత్రాన్ని దర్శించాలనే ఉద్దేశంలో భాగంగా శనివారం తెల్లవారుజామున కడప- కర్నూలు హైవే మీదుగా క్షేత్రానికి చేరుకొన్నారు. ఆలయం ముందు భాగంలో భక్తులు వాహనం నిలుపుకొని నిద్రకు ఉపక్రమించారు. ఉదయం నిద్ర లేచి చూడగా వాహనంపై ఉన్న బ్యాగులు లేవని గుర్తించారు. భక్తులు మహానంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కానిస్టేబుల్ శేషన్న ఘటనా స్థలాన్ని, పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా వాహనంపై భాగంలోని బ్యాగులు మహానందికి వచ్చే సరికే చోరీకి గురైనట్లు నిర్ధారించారు. భక్తుల ప్రయాణ విషయాలను సేకరించారు. తాము కడప నుంచి హైవే మీదుగా వచ్చామని, మార్గమధ్యంలోని చాగలమర్రి వద్ద కొద్దిసేపు ఆపి విశ్రాంతి తీసుకొన్నట్లు చెప్పారు. తిరిగి ప్రయాణించేటప్పుడు వాహనంపై తమ బ్యాగులను గమనించలేదని చెప్పారు. అక్కడే చోరీ జరిగి ఉండవచ్చని అనుమానాలను భక్తులు వ్యక్తం చేశారు. బ్యాగుల్లో రూ.70 వేల నగదుతో పాటు కొత్త దుస్తులు ఉన్నట్లు చెప్పారు. దీనిపై పోలీసులు విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా గత 10 రోజుల క్రితం మహానందికి దర్శనం కోసం వచ్చిన భక్తుల బస్సులోని వాహనం వెనుక వైపు క్యాబిన్‌లో ఏర్పాటు చేసుకొన్న బ్యాగులను కడప హైవేలో క్యాబిన్ బోల్టును పెకిలించిన చోరీ చేసిన ఘటన మరువక ముందే మరోసారి బ్యాగులు చోరీకి గురికావడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైవేలో చోరీలపై పోలీసులు నిఘా ఉంచి భక్తుల సొమ్ముకు భద్రత కల్పించాలని కోరారు.

బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం

కర్నూలు క్రైం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడి కిడ్నాప్ కథ ఎట్టకేలకు సుఖాంతమైంది. పోలీసులు బాలుడి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి ఆదివారం బాలుడిని అప్పగించారు. ఢిల్లీకి చెందిన అజిత్ రాథోడ్, ఆశా దంపతు లు కర్నూలు-కోడుమూరు శివారులో గుడిసెలు వేసుకుని రోడ్డుపై బొమ్మలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. గత నెల 20న అర్ధరాత్రి గుడిసెలో నిద్రిస్తుండగా.అజిత్, ఆశా దంపతుల 8 నెలల చిన్న కొడుకు ఆకాష్ రాథోడ్ కనిపించకుండాపోయాడు. దీంతో వారు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల ఇంటికి క్షేమంగా చేరాడు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టడంతో కిడ్నాప్ చేసిన వారు తమ గుట్టు బయట పడుతుందనే భయంతో బాలుడిని తల్లిదండ్రుల వద్దనే వదిలి పరారైనట్లు తెలుస్తోంది. పరారైన నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ మధుసూదన్‌గౌడు, ఎస్‌ఐ చంద్రశేఖర్‌లు తెలిపారు.

వీఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న పోలీస్ కానిస్టేబుల్ ఉమా మహేష్

నంద్యాల క్రైం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ క్వార్టర్స్‌లో ఉంటున్న వీఆర్ కానిస్టేబుల్ ఉమా మహేష్ ఆదివారం ఆత్మహత్యాయత్నం చేశారు. 2011 బ్యాచ్‌కు చెందిన ఉమామహేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన స్థానికులు వెంటనే ఆయనను నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఐదు నెలలు గడుస్తున్నా పోస్టింగ్ ఇవ్వలేదన్న మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

15న వాతావరణ విభాగ వ్యవస్థాపక దినోత్సవం

కర్నూలు కల్చరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఈనెల 15న వాతావరణ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహిస్తున్నామని కర్నూలు వాతావరణ కేంద్ర అధికారి పి. ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత వాతావరణ విభాగం ఏర్పాటు చేసి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నగరంలోని బిర్లా కూడలి సమీపంలో ఉన్న భారత వాతావరణ కేంద్రాన్ని ప్రజలు సందర్శించే అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో వాతావరణ కేంద్రం పనిచేసే విధానం తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఔత్సాహిక ప్రజలు తమ కేంద్రాన్ని సందర్శించి, వాతావరణ విశేషాలను, వివిధ పరికరాల పనితీరును తెలుసుకోవచ్చని పి. ప్రభాకర్ వివరించారు.

జాతీయస్థాయి కాన్ఫరెన్స్‌కు ఆర్‌యూ వీసీ

కర్నూలు అర్బన్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరుగుతున్న ఆలిండియా యూనివర్సిటీస్ సౌత్ జోన్ కాన్ఫరెన్స్‌కు రాయలసీమ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ హాజరయ్యారు. ఉన్నత విద్య భవిష్యత్‌ను రూపొందించడంలో భారతదేశ పాత్ర గురించి చర్చించడానికి దక్షిణ భారత విశ్వవిద్యాలయాల వీసీల భేటీలో తమ ఆలోచనలను పంచుకున్నారు. ఈ కాన్ఫరెన్స్ రెండు రోజుల పాటు కొనసాగుతుందని వీసీ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

- ఆళ్లగడ్డ, హొళగుంద మండలాల్లో ఘటనలు

ఆళ్లగడ్డ (శిరివెళ్ల)/హొళగుంద, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నంద్యాల, కర్నూలు జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. నంద్యాల జిల్లాలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై ఆళ్లగడ్డ సమీపంలోని పిరమిడ్ ధ్యాన కేంద్రం వద్ద ఆదివారం జరిగిన రహదారి ప్రమాదంలో ఆళ్లగడ్డ మాజీ జడ్పీటీసీ, టీడీపీ నాయకుడు సుద్దపల్లె చాంద్‌బాషా దుర్మరణం చెందారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు తెలిపిన వివరాలివీ.. ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామానికి చెందిన సుద్దపల్లె చాంద్‌బాషా పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బంధువుల వివాహానికి హాజరై తన ద్విచక్రవాహనంపై స్వగ్రామమైన కోటకందుకూరుకు తిరిగి వెళ్తుండగా ఆళ్లగడ్డ నుంచి ప్రొద్దుటూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును డ్రైవర్ సడన్‌గా ఎడమవైపుకు తిప్పారు. దీంతో వెనుక వస్తున్న చాంద్‌బాషా ద్విచక్రవాహనం ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో చాంద్‌బాషా తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చాంద్‌బాషా తమ్ముడు మదార్‌బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు తెలిపారు.

- కర్నూలు జిల్లా హొళగుంద శివారులోని మార్లమడికి వెళ్లే దారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వివరాలివీ.. మండలంలోని ముద్దటామాగి గ్రామానికి చెందిన గోవింద్ రెడ్డి (44) ఆదివారం తెల్లవారుజామున స్వగ్రామం నుంచి హొళగుందలోని ఓ రైస్ మిల్లులో పని నిమిత్తం ఆటో తీసుకొని బయలుదేరారు. అయితే హొళగుంద శివారులో ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటైనర్‌ను వెనుక వైపు నుంచి ఆటో ఢీకొట్టారు. గోవింద్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన భార్య సుమిత్ర, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బాల నరసింహులు తెలిపారు.



మాజీ జడ్పీటీసీ చాంద్‌బాషా(ఫైల్)



గోవింద రెడ్డి(ఫైల్)

శాస్త్రీయ కళలను ప్రపంచానికి చాటాలి

రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

కర్నూలు కల్చరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): భారతీయ శాస్త్రీ య కళల విశిష్టతను కళాకారులు ప్రపంచానికి చాటి చెప్పాలని రాజ్య సభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. మూడు రోజులుగా నగ రంలోని టీజీవీ కళాక్షేత్రంలో, కర్నూలులోని నటరాజ నృత్య కళా మందిరం, టీజీవీ కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో 'కళా సౌరభ 10వ వార్షికోత్సవం-2025' పేరుతో నిర్వహించిన జాతీయ స్థాయి శాస్త్రీయ, జానపద నృత్య పోటీలు ఆదివారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలు, బహుమతి ప్రదానోత్సవ సభకు ముఖ్య అతిథిగా టీజీ వెంకటేశ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇక్కడి హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు కలిసిమెలసి జరుపుకుంటారని, ఇదే సంప్రదాయాన్ని మున్ముందు కూడా కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. పోటీల్లో విజేతలైన కళాకారులుకు ఆయన బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు విద్వాన్ పత్తి ఓబులయ్య, నృత్య గురువు కరీముల్లా, నాట్యాచార్యులు ఎం.సంతోష్, జక్కా శ్రీకృష్ణ, పట్నం శివప్రసాద్, డాక్టర్ చంద్రశేఖర్, ఇల్లూరు లక్ష్మయ్య, చంద్రశేఖర్, సునీత పాల్గొన్నారు.



జాతీయ స్థాయి నృత్య పోటీల విజేతలతో రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, పత్తి ఓబులయ్య తదితరులు

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' రద్దు

నంద్యాల క్రైం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సంక్రాంతి పండుగ కారణంగా ప్రభుత్వ సెలవు కావడంతో సోమవారం రద్దు చేస్తున్నట్లు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని సూచించారు.

'సత్ప్రవర్తనతో జీవించాలి'

నంద్యాల క్రైం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని పోలీస్ అధికారులు సూచించారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, నేర చరిత్ర, చెడునడత గలవారికి ఆదివారం పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చారు. పోలీసుల మాటవినకుండా చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

● ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప



సమావేశంలో మాట్లాడుతున్న నాగేంద్రప్ప

నంద్యాల రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప అన్నారు. పట్టణంలోని ఉద్యోగ సంఘం కార్యాలయంలో ఆదివారం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. నాగేంద్రప్ప మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వైద్య ఖర్చుల, సరెండర్ లీవ్ బిల్లులు, రిటైర్డ్ అయిన వారికి రావాల్సిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్ మొత్తం చెల్లించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులు అవసరాల నిమిత్తం పెట్టుకున్న జీపీఎఫ్, జీఎల్ఐ రుణాలు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని పూడ్చడానికి వెంటనే ఐఆర్‌ను మంజూరు చేసి పీఆర్సీ కమిషన్ నియమించాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి తిరుపాలయ్య, ఉపాధ్యక్షులు పక్కృద్దీన్, సునీల్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు సత్యం, కోశాధికారి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీసీ రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

ఆత్మకూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు, శ్రీశైలం మండలాలకు సంబంధించి వెనకతబడిన తరగతుల (బీసీ) రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. 21 నుంచి 60ఏళ్ల వయస్సు కలిగి ఉన్న వారు ఓబీఎంఎంఎస్ ద్వారా వ్యక్తి గత రుణాల కోసం ఈ నెల 16వ తేదిలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

రేపు పాలపండ్ల ఎద్దుల బండలాగుడు పోటీలు

కొత్తపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లిలోని తాండవ మల్లేశ్వరస్వామి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అంతర్ రాష్ట్ర స్థాయి పాలపండ్ల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8 గంటలకు బండలాగుడు పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. మొదటి ఎనిమిది బహుమతులు రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు మంగళవారం ఉదయం 7:30 గంటలలోపు రుసుం రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీలు దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7093873824, 8247224985 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

'రోడ్డు భద్రత నియమాలు పాటించాలి'



వాహన పత్రాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

పాములపాడు జనవరి 12 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, లేకపోతే చర్యలు తప్పవని ఎస్ఐ సురేశ్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం పాములపాడులో కేజీ రోడ్డుపై వాహనాల తనిఖీ చేపట్టారు. గతంలో చలనాలు విధించినా చెల్లిం చని వాహనదారుల నుంచి బకాయి చలానాలను వసూల్ చేశారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు, ఫోర్ వీలర్ వాహనాల్లో సీటు బెల్టు ధరించని వారికి, ట్యాక్స్ చెల్లించని వాహనాలకు జరిమానా విధించారు. పోలీసులు యాగంటి, పవన్, సిబ్బంది ఉన్నారు.

సారా స్థావరాలపై దాడులు



సారా బట్టీని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ఆత్మకూరురూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మండలంలోని నాగలూటి గూడెం గ్రామ శివార్లలో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామశివార్లలోని అటవీప్రాంతంలో సోదాలు నిర్వహించామని, ఈ దాడుల్లో భాగంగా ఆ గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతంలో ఓ నాటుసారా స్థావరాన్ని గుర్తించి బట్టి వద్ద ఉన్న 2100 లీటర్ల బెల్లపు ఊటను, నాటుసారా తయారీ సామగ్రిని ధ్వంసం చేశామని సీఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు వీరస్వామి, జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

నిలిచిన భవనాల నిర్మాణం

● జూపాడుబంగ్లాలో ముందుకు సాగని పనులు.. పాత భవనాల్లో కొనసాగుతున్న సేవలు ● పారుమంచాలలో నిరుపయోగంగా భవనం



మధ్యలోనే నిలిచిన జూపాడుబంగ్లా-2 సచివాలయం పనులు



శిథిలావస్థకు చేరిన పాత భవనంలో కొనసాగుతున్న జూపాడుబంగ్లా-1 సచివాలయం



ప్రారంభానికి నోచుకోని పారుమంచాల సచివాలయం



మండ్లెంలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ధ్వంసం చేసిన భవనం

జూపాడుబంగ్లా, జనవరి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో ఒక్కో సచివాలయ నిర్మాణానికి రూ.40 లక్షల వరకు కేటాయించి మంజూరు చేసినా నేటివరకు పూర్తికాకపోవడంతో ఉద్యోగులు, ప్రజలు సౌకర్యాలులేక ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో మొత్తం 11 సచివాలయ నిర్మాణానికి అప్పట్లో హడావిడి చేసి ప్రారంభించినా ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు. జూపాడుబంగ్లా గ్రామంలో రెండు సచివాలయాలు మంజూరుకాగా సచివాలయం-2 పనులు ప్రారంభించి వదిలేశారు. సచివాలయం-1 పూర్తిగా పనిచేయకపోవడంతో అద్దెభవనంలో సేవలు కొనసాగుతున్నాయి. తరిగోపుల సచివాలయం బేస్‌లెవెల్ ప్రారంభించి వదిలేశారు. తూడిచర్ల, తంగడంచ అసంపూర్తిగా వదిలేయండంతో సేవలు పాత గ్రామ పంచాయతీల్లోనే కొనసాగిస్తున్నారు. పారుమంచాలలో గ్రామానికి కిలోమీటరు దూరంలో నిర్మించడంతో ఇంతవరకు ప్రారంభానికి నోచుకోకుండా నిరుపయోగంగా ఉంది. మండ్లెం-1 సచివాలయం జాతీయరహదారి నిర్మాణంలో పోవడంతో పగులగొట్టారు. పాతపంచాయతీలో సేవలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం తాటిపాడు, తర్తూరు, మండ్లెం-2, 80 బన్నూరు గ్రామసచివాలయాలు మాత్రమే పూర్తికావడంతో అందులో మాత్రమే ప్రజలకు, సిబ్బందికి సౌకర్యాలు అందుతున్నాయి.

ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ బషీర్‌ను వివరణ కోరగా గత ప్రభుత్వంలో బిల్లులు రావన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు కూడా ముందుకురావడంలేదు. దీంతో నిర్మాణాలు ఆగిపోయాయి. నిధులు మంజూరు అయితే నిర్మాణాలను పూర్తిచేస్తాం.

ప్రజలకు పోలీసుల సూచనలు

నంద్యాల క్రైం/ఆత్మకూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల డీఎస్పీ పి.శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ సంక్రాంతి పండుగ నేపథ్యంలో కొన్ని సూచనలు చేశారు. సబ్ డివిజన్‌లోని ప్రజలు సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లే సమయంలో సంబంధిత పోలీస్‌స్టేషన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదును వెంట తీసుకువెళ్లాలని, లేకపోతే మీ బ్యాంకు లాకర్‌లో భద్రపరచుకోవాలన్నారు. ఇంటికి తాళాన్ని కటాంజనం (గ్రిల్), గేటుకు లోపలివైపు నుంచి వేయాలన్నారు. వేసిన తాళం కనబడకుండా డోర్ కర్టన్ వేసుకోవాలన్నారు. మీ ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో లైటింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ నివారణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పండుగ సందర్భంగా బంపర్ ఆఫర్ అని, వచ్చే లింక్‌లను క్లిక్ చేస్తే ఉచిత రీచార్జి అని ఆశచూపుతారని, ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని పొరపాటున క్లిక్ చేస్తే మీ అకౌంట్‌లోని డబ్బులన్నీ ఖాళీ అవుతాయని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఇస్తే ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే వాహన యజమానులు బాధ్యులు అవుతారని చెప్పారు. పండుగ రద్దీ సమయంలో బస్సులు ఎక్కి దిగేటప్పుడు విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. బస్సులు, రైళ్లలో ఎక్కిన తర్వాత ప్రయాణంలో అపరిచితులు ఇచ్చే తినుబండారాలను తీసుకొని తినవద్దని సూచించారు. పండుగ సందర్భంగా సంప్రదాయక క్రీడలు మినహా కోడిపందాలు, జూదం, క్రికెట్ బెట్టింగ్‌లు, పొట్టేలు పందేలు, గుండ్లు ఎత్తడం మరే ఇతర జూదాలన్నీ నిషేధమని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు.

'స్వామి వివేకానంద యువతకు ఆదర్శం'



నంద్యాలలో నివాళి అర్పిస్తున్న అధికారులు



వెలుగోడులో..

నంద్యాల కల్చరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద యువతకు ఎంతో ఆదర్శం అని గణేష్ కేంద్ర సమితి సభ్యులు అన్నారు. పట్టణంలోని కల్పన సెంటర్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి ఆదివారం గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో విశ్వనాథ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ సుధాకర్, గణేష్ కేంద్ర సమితి సభ్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, డా.మధుసూదనరావు, శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు సుధాకర్, ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా, గణేష్ కేంద్ర సమితి సభ్యులు కలిసి మాలార్పణ చేశారు. అనంతరం కర్నూలు జిల్లా నెహ్రూయువ కేంద్రం వారి ఆధ్వర్యంలో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ చికాగోలోని సమావేశంలో ఆయన ప్రసంగం ద్వారా ప్రపంచమే ఆశ్చర్యపోయేలా చారిత్రాత్మక సందేశం ఇచ్చారని అన్నారు. వివేకానందుని బోధనలు, ఆలోచనలు దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో యువత తీసుకెళ్తే వందశాతం విజయవంతం అవుతాయన్నారు. కార్యక్రమంలో గణేష్ కేంద్ర సమితి సభ్యులు నాగేంద్ర, రామకృష్ణా విద్యాసంస్థల ఎన్‌సీసీ కేడెట్లు తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు(ఆంధ్రజ్యోతి): వెలుగోడు పట్టణంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఏబీవీపీ కార్యలయంలో ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయ, ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద ఆశయాల కోసం పాటు పడాలని తెలిపారు. కార్యక్రమంలో రామలింగారెడ్డి, సుదాకర్, రాఘవయ్య, కృష్ణార్జునరెడ్డి, ప్రతాపచారి, నూలు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

గడివేముల(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి హైస్కూల్‌లో ఆదివారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వరరావు వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానందుడు అన్నారు. యువత స్వామి వివేకానందుడిని ఆదర్శకంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజారాజేశ్వరి హైస్కూల్ ఎంబీఎన్ రాఘవేంద్రరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

● కొరటమద్ది ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభమై 90 ఏళ్లు పూర్తి

● ఘనంగా వేడుకలు ● అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



జ్యోతి ప్రజ్వలన చేసి ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు



సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



నృత్యం చేస్తున్న చిన్నారులు

గడివేముల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరటమద్ది ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభించి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల స్థాపించిన నాటి నుంచి ఇక్కడ విద్యాబుద్ధులు నేర్చుకున్న వారిలో చాలా మంది హాజరయ్యారు. వివిధ రంగాల్లో ఉన్నతంగా రాణించి ఉద్యోగ విరమణ చేసిన వారు తోటి విద్యార్థులతో కలిసి బాల్యంలో తమ మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకొని మురిసి పోయారు. చిన్ననాటి అల్లర్లు, గిల్లికజ్జాలను గుర్తు చేసుకొని ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. ఎక్కడ స్థిరపడ్డావు?, ఏమి చేస్తున్నావు?, ఎలా ఉన్నావు? అంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేద్దామని నిర్ణయించుకున్నారు. సొసైటీని ఏర్పాటు చేసి స్నేహితులకు, పేద విద్యార్థులకు చేయూతనిద్దామని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా గ్రామంలోని 80 వసంతాలు పూర్తి చేసుకున్న వృద్ధులను ఘనంగా సన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన రిటైర్డ్ చీఫ్ సైంటిస్టు వీవీ నారాయణరెడ్డి, మెడికల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీలమ్మ మాట్లాడుతూ యువతకు అసాధ్యమైన పరిస్థితులను ఎదుర్కొని అన్ని రంగాల్లో రాణించే సత్తా ఉందని అన్నారు. గ్రామంలోని యువకులు ఉన్నత చదువులు చదువుకొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా చిన్నారుల కోలాటం, నృత్యాలు ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు మనోహర్, వెంకటేశ్వర్లు, సత్యం, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో..

నంద్యాల కల్చరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): నంద్యాల పట్టణంలోని విజయవాణి పబ్లిక్‌స్కూల్‌లో 2003వ సంవత్సరం పదవతరగతి పూర్తిచేసుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయసమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఓ ప్రవేట్ పంక్షన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు రాజమల్లయ్య, నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఉన్నత స్థానాల్లో ఉండటం ఆనందంగా వుందన్నారు. విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గర్తు చేసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనతరం ఉపాధ్యాయులను సన్మానించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున పూర్వ విద్యార్థులు

మహానందిలో ప్రముఖులు



భీమవరం పీడీఎం న్యాయాధికారిని ఆశీర్వదిస్తున్న వేదపండితులు

మహానంది, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ పంచాక్షరీ, మంచిర్యాల కోర్టు న్యాయాధికారి ముఖేష్ మహానందిలోని మహానందీశ్వరస్వామి, కామేశ్వరీదేవి అమ్మవార్లను ఆదివారం దర్శించుకున్నారు. అలాగే భీమవరం పీడీఎం న్యాయాధికారి సురేష్‌బాబు, కర్నూలు ఎస్పీ బిందుమాధవ్ వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. వీరికి ఆలయ ముఖమంటపం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయాల్లో న్యాయాధికారి కుటుంబ సమేతంగా ప్రత్యేక అభిషేకార్చన పూజలను భక్తి శ్రద్ధలతో జరిపారు. కల్యాణ మంటపంలో వీరిని వేదపండితులు శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ప్రసాదాలను పంపిణీ చేశారు.

'సెలవు రోజు పని చేయించడం దారుణం'

నందికొట్కూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న రోజువారీ వేతన కూలీలతో సెలవు దినం ఆదివారం కూడా పని చేయించడం దారుణమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘురామ్మూర్తి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఇంజనీరింగ్ వర్కర్‌లతో పని చేయించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రఘురామ్మూర్తి మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు దళిత కార్మికుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ సెలవు రోజైన ఆదివారం రోజు కూడా పని చేయించడం తగదని అన్నారు. మిగిలిన కార్మికులకు ఇస్తున్న విధంగానే ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న రోజువారీ వేతన కూలీలకు ఆదివారం రోజుతో పాటు పండగ రోజుల్లో సెలవును వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పనికి తగిన వేతనం అందజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

సంక్రాంతి ముందస్తు వేడుకలు



క్రీడాకారులను సన్మానిస్తున్న సంస్థ సభ్యులు

పాణ్యం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పాణ్యం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాణ్యంలోని వీరనారాయణస్వామి ఆలయం వద్ద సంస్థ ఆధ్వర్యంలో కరాటే, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఇటీవల కాశీకి పాదయాత్ర చేసిన పాణ్యం వాసులను, ఆలయంలో పారాయణం చేసే భజన బృందాల సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం క్రీడా పోటీలలో పాల్గొన్న విజేతలకు మెమెంటోలు అందజేశారు. ముగ్గుల పోటీ విజేతలకు వెండి కుంకుమ భరిణె, స్వామివారి చరిత్ర పుస్తకం, మెమెంటో అందజేశారు. పాణ్యానికి చెందిన చిత్రకారులు శ్రీరాములు, ఏకె శ్రీనివాసులు, మదార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు గోపి, కరుణాకరరెడ్డి, విజయరావు, రమణ, సుధాకర్, పుల్లయ్య, కుమార్, వాసుదేవరెడ్డి, రాజా తదితరులు పాల్గొన్నారు.

'మాజీ సైనికుడి మృతిపై విచారణ చేపట్టాలి'

నంద్యాల రూరల్. జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబాఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నంద్యాలకు చెందిన మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ ఇంటిపన్నుపై గతకొన్ని రోజులుగా కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోకపోవడంతో మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందారని అన్నారు. దౌలత్‌ఖాన్ మృతిపై కలెక్టర్ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

'వెంకటరత్నం సేవలు మరువలేనివి'

వెలుగోడు జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు మైనేని వెంకటరత్నం సేవలు మరువలేనివని యూటీఎఫ్ నాయకులు అన్నారు. ఆదివారం వెలుగోడు పట్టణంలో యూటీఫ్ వెలుగోడు శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు. వారు మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొనే సమస్యల్ని ఎత్తి చూపేందుకు సామాజిక స్పృహను పెంచేందుకు కృషి చేశారన్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, జాకీరు హుస్సేన్, రాష్ట్ర కౌన్సిలర్ నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్టు

పాములపాడు జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రగూడూరు గ్రామ శివారులో ఈ నెల 8న సుంకులమ్మ గుడిలో చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సురేశ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణానికి చెందిన షేక్ ఖాదర్‌బాషా అనే వ్యక్తి చోరీ చేశాడని తెలిపారు. బానుముక్కల టర్నింగు మలుపు వద్ద అనుమానంగా సంచరిస్తుండటంతో అరెస్ట్ చేసి అతనివద్ద నుంచి రూ. 15 వేలు స్వాధీనం చేసుకొని అరెస్టుచేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

పారువేట ఉత్సవాలకు ముస్తాబు


చెన్నకేశవ ఉత్సవమూర్తులు

చాగలమర్రి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లాల క్షేత్రంలో మకర సంక్రాంతి సందర్భంగా చెన్నకేశవ, సంజీవరాయ ఉత్సవ మూర్తుల పారువేట మహోత్సవానికి పల్లకీలను ముస్తాబు చేశారు. మకర సంక్రాంతి పండుగ రోజు చెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పారువేట నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యుడు జి.నారాయణరెడ్డి, ఈవో రమణ ఆదివారం తెలిపారు. ప్రొద్దుటూరుకు చెందిన కళాకారులచే చెక్కభజన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. 15న ముత్యాలపాడు, గొడిగనూరు, చిన్నబోదనం, మద్దూరు గ్రామాల్లో కూడా ఆయా దేవతా మూర్తులచే పారువేట ఉత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పారువేట ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మండలంలోని గొడిగనూరు, ముత్యాలపాడు, చిన్నబోదనం, మద్దూరు గ్రామాల్లో జరిగే పారువేట ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ హరిప్రసాద్ సూచించారు. ఆదివారం చాగలమర్రి పోలీసు స్టేషన్‌లో గొడిగనూరు గ్రామానికి చెందిన గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. అల్లర్లు సృష్టిస్తే పోలీసు ట్రీట్‌మెంట్ తప్పదని హెచ్చరించారు.

15నుంచి యాగంటిలో..

బనగానపల్లె: మండలంలోని అత్యంత పురాతన శైవక్షేత్రం యాగంటి క్షేత్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతిఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న పారువేట ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో చంద్రుడు ఆదివారం తెలిపారు. ఈనెల 15న ఉమామహేశ్వర ఉత్సవ మూర్తులు కొండ దిగి గ్రామాల్లో తిరగనున్నారు. మూడు రోజుల పాటు పాతపాడు, యాగంటి పల్లె, సాధుకొట్టం, మాదాసుపల్లె, మీరాపురం గ్రామాల్లో గ్రామోత్సవాలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామస్థులు ఉత్సవ విగ్రహాలను ఊరేగించి వేడుకలు జరుపుకుంటారు.

డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్‌కు పరామర్శ


కోట్రికే హరికిషన్‌ను పరామర్శిస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి

డోన్ రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఇటీవల కారు ఢీకొని గాయపడిన డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్‌కు ఆదివారం రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి పరామర్శించారు. పాతపేటలోని ఆయన స్వగృహంలో పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సుబ్బారెడ్డి వెంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు, నాయకులు చిన్న నాగిరెడ్డి, సందు వెంకటరమణ ఉన్నారు.

ఉచితంగా స్టీల్ ప్లేట్ల పంపిణీ


స్టీల్ ప్లేట్లు పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా వివాహాది శుభకార్యాల్లో ప్లాస్టిక్ విస్తర్లు వాడకుండా ఉచితంగా ప్లేట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ ప్రారంభించారు. నా బనగానపల్లె నా ఆరోగ్యం పేరిట పట్టణాన్ని ప్లాస్టిక్‌రహిత బనగానపల్లె పట్టణంగా తీర్చిదిద్దేందుకు మూడు నెలలుగా బనగానపల్లె పట్టణంలో అవగాహన సదస్సులు నిర్వహించి అందరిని చైతన్యవంతం చేశారు. కార్యక్రమంలో దాతలు ఆదవేణి లక్ష్మి, మూల రామేశ్వరమ్మ, సిరిపే భాగ్యమ్మ, నాయకులు శ్రీరామ వెంకటసుబ్రమణ్యం, గుండా శ్రీనివాసులు, ఫణి, భరతుడు, ఆదవేణి సుబ్రమణ్యం, బచ్చురమేశ్ పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

డోన్ రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తకోట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. బండలాగుడు పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు మొదటి విజేతకు రూ.35వేలు, ద్వితీయ బహుమతికి రూ.25వేలు, మూడో బహుమతి రూ.15వేలు నగదు అందజేస్తామన్నారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చాగలమర్రి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని చక్రవర్తులపల్లె, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన మినీ గోకులాలను ప్రారంభించారు. కార్యక్రమంలో రైతులు హేమలత, రఘురామిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, డెయిరీ చైర్మన్ రమణారెడ్డి పాల్గొన్నారు. అలాగే బ్రాహ్మణపల్లెలో గ్రామ కార్యదర్శి చిన్నబ్బి, పశువైద్యాధికారి సాయిబాబా ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీవో నిర్మల, ఈసీ వెంకటన్న, టీఏ బాలనాయక్, రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రుద్రవరం: రైతులకు చేయూతగా గోకులాలను రాష్ట్రప్రభుత్వం నిర్మిస్తోందని టీడీపీ మండల కన్వీనరు రంగనాయకులు, టీడీపీ నాయకుడు కోలా గురుమూర్తి అన్నారు. ఆదివారం రుద్రవరంలో రైతులు నిర్మించిన గోకులాలు ప్రారంభించారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు, బండల శ్రీను, ఏపీవో ప్రతాప్, ఈసీ సుబ్బన్న, ఏడీ గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

సంజామల: పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం రాయితీపై నిర్మిస్తున్న గోకులాల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని రామిరెడ్డిపల్లె సర్పంచ్ మంచాల వీరప్రతాప్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మంచాల మద్దిలేటి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామిరెడ్డిపల్లె, ముదిగేడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గోకులాల షెడ్లను వారు ప్రారంభించారు. నాయకులు మోహన్ రెడ్డి, పసుపల మహమ్మద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు పోటీలు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అంబటి గురివిరెడ్డి

కొలిమిగుండ్ల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి అన్నారు. ఆది వారం చింతలాయపల్లె గ్రామంలో తమ తండ్రి అంబటి శివశంకరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను అంబటి గురివిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి సోదరులు ప్రారంభించారు. ఆయా గ్రామాలకు చెందిన 15జట్లు పోటీల్లో తలపడుతున్నాయని తెలిపారు.

ప్రైవేట్ గోదాములే దిక్కు

- ప్రభుత్వ గోదాములు లేక అవస్థలు
- రోజుల తరబడి రోడ్లపైనే ధాన్యం నిల్వలు
- వచ్చిన ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని రైతు ఆవేదన


రుద్రవరం మండలం బి.నాగిరెడ్డిపల్లె సమీపంలో ప్రైవేటు గోదాము వద్ద రోడ్డుపై నిలిపిన ధాన్యం బస్తాల ట్రాక్టర్లు

రుద్రవరం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలో పండించిన పంటలను నిల్వ చేసుకొనుటకు గోదాములు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్షలల్లో పెట్టుబడి పెట్టిన వచ్చిన ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. లేదా ప్రైవేట్ గోదాములను ఆశ్రయించాల్సి వస్తుంది. మండలంలో రైతులు తెలుగుగంగ, చెరువులు, వ్యవసాయ బోరుబావుల కింద వరి, మినుము, మొక్కజొన్న ఇతర పంటలను సుమారు 50వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వచ్చిన ధాన్యం దిగుబడులను నిల్వ చేసేందుకు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం భద్రపర్చుకునేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ట్రాక్టర్లతో నిరీక్షించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పేరూరు, ఎర్రగుడిదిన్నె, చందలూరు, హరినగరం, నాగులవరం, పందిళ్లపల్లె గ్రామాల పరిధిలో ప్రభుత్వం రూ. కోట్లు వెచ్చించి గోదాములు నిర్మాణం చేపట్టింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అవి ఇంకా రైతులకు అందుబాటులోకి రాలేదు. కూటమి ప్రభుత్వమైనా గోదాములను అందుబాటులోకి తెస్తారని ఆశగా రైతులు ఎదురు చూస్తున్నారు. పంట దిగుబడులు రాగానే వచ్చిన ప్రైవేట్ గోదాముల్లో స్థలం లేక రోడ్లపై పెట్టుకోవాల్సి వస్తుందని రైతులు వాపోయారు. సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ గోదాములను అందుబాటులోకి తీసుకరావాలని కోరుతున్నారు.

గోదాములు అందుబాటులోకి తేవాలి



ప్రభుత్వ గోదాములు లేక ధాన్యాన్ని రోడ్డుపై పెట్టుకుంటున్నాం.పెద్దకంబలూరు పంచాయతీ పందిర్లపల్లె వద్ద నిర్మించిన గోదాము పనులు నిలిచి పోయాయి. నిర్మాణం అసంపూర్తిగా ఉంది. పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలి.

- లక్ష్మీనారాయణ, రైతు, పెద్దకంబలూరు

ధాన్యం నిల్వ చేసేందుకు వీలు లేక..



ధాన్యం నిల్వ చేసుకునేందుకు సౌకర్యం లేదు. దాంతో వచ్చిన ధరకే ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. రైతులకు ధాన్యం నిల్వ చేసుకునేందుకు గోదాములను అందుబాటులోకి తీసుకురావాలి. నిర్మించిన గోదాములను అందుబాటులోకి తెస్తే ఇబ్బందులు దూరం అవుతాయి.

- దస్తగిరి, రైతు బి.నాగిరెడ్డిపల్లె

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సీఐ

శిరివెళ్ల, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పర్వదినం సందర్భంగా శిరివెళ్ల పోలీస్ సర్కిల్ పరిధిలోని మండలాల్లో కోడి పందేలు, పేకాట, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ వంశీధర్ హెచ్చరించారు. శిరివెళ్ల సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ శిరివెళ్ల, రుద్రవరం మండలాల్లోని గ్రామాల్లో, గ్రామ శివార్లలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదన్నారు. సాంప్రదాయ క్రీడల పేరుతో జూదాలకు పాల్పడితే శాఖాపరమైన తీసుకుంటామన్నారు. జూదాలు, వ్యసనాలకు యువత బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు, నిర్వహిస్తున్నట్లు గుర్తిస్తే ప్రజలు డయల్ 100కు సమాచారాన్ని అందజేయాలని ఆయన కోరారు.

సూపర్-7 క్రికెట్ పోటీలు ప్రారంభం


చాగలమర్రిలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న టీడీపీ యువనాయకుడు అజిముద్దిన్

చాగలమర్రి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలస్థాయి సూపర్-7 క్రికెట్ పోటీలను ఆదివారం ఏర్పాటు చేశారు. పోటీలను టీడీపీ యువనాయకులు ముల్లా అజిముద్దిన్, మౌలాలి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వివిధ గ్రామాలకు చెందిన 44 జట్లు పాల్గొంటున్నాయని అన్నారు. విజేతలకు దాతలు మహ్మద్ షరీఫ్, మాబుసా, మౌలాలి, మక్బూల్, ఆకుల ఇర్షాద్ అందజేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాసులు, పీడీ దాదాపీర్, పాఠశాల చైర్మన్ జల్సాగౌస్, టీడీపీ నాయకులు అనిఫ్, జెట్టి నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం


రుద్రవరం: సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులు

రుద్రవరం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999, 2000 బ్యాచ్ పూర్వవిద్యార్థులు సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన విశ్రాంత ఎంఈవో సాహె బుద్దిన్, ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుబ్బరాయుడు కూడా పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు తమ బ్యాచ్ తరఫున సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

బేతంచెర్ల: ఆర్ఎస్ రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, రాజు, మల్లికార్జున, సుదర్శన్ రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరసింహ, శేషగిరి, శివశంకర్, సుబ్బయ్య, పరమేష్, కృష్ణవేణి, ఆదినారాయణమ్మ, వీరలక్ష్మి, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-93వ సంవత్సరంలో చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఆదివారం స్థానిక వీరభద్రఫంక్షన్ హాలు నందు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు జీవీఎస్ ప్రసాద్ రెడ్డి, జాకీర్, హుసేన్, ఆరిఫ్, మనోహర్, వెంకటేశ్వర్లు, యూనస్, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంజామల: సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఎంఈవో వెంకటరామిరెడ్డి, సీతారామ శాస్త్రీ, శ్రీనివాసులు, జిలాని, శివప్రసాద్, మహమ్మద్ అలీ, బాలహుసేని, సుబ్బారావు, సుబ్బరామిరెడ్డి, సుబ్బారెడ్డి, విద్యాదర్ రెడ్డి, నరసింహ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శిరివెళ్ల : శిరివెళ్ల మండలంలోని యర్రగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకున్నారు. గురువులు ఫణిరావు, సరోజిని, దత్తన్న, తిరుపతిరెడ్డి, శ్యామ్యూల్, సుబ్రహ్మణ్యం పూర్వ విద్యార్థులు సన్మానించారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి: ఎమ్మెల్యే


ఆళ్లగడ్డలో ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ(శిరివెళ్ల), జనవరి 12(ఆంధ్రజ్యోతి) : తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీలు, గాలిపటం ఎగురవేసే పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. తెలుగుదనం ఉట్టిపడేలా మహిళలు వేసిన రంగవల్లులను ఆమె పరిశీలించారు. ముగ్గుల, గాలిపటం ఎగురవేసే పోటీల్లో గెలుపొందిన విజేతలందరికీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోదరి డాక్టర్ వసంత, డాక్టర్ సుజాత బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డోన్ రూరల్: డోన్ పట్టణం నెహ్రూనగర్‌లోని ఎంఎస్ఆర్ క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వ హించారు. ఎంఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళా విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బహుమతులను రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి సతీమణి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ కుమార్ రెడ్డి, భరత్ రెడ్డి, ఎంఎస్ఆర్ యూత్ నాయకులు సిటీ కేబుల్ కిరణ్ పాల్గొన్నారు.


బేతంచెర్లలో ముగ్గులు వేస్తున్న మహిళలు

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను మహిళలకు, చిన్నారులకు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో 181 మంది మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పోటీలకు సహకరించిన దాతలు రోటరీ క్లబ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో గుండా గోపాల్, యశ్వంత్ రెడ్డి, మక్బుల్, సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

'మైనేని వెంకటరత్నం సేవలు ఎనలేనివి'

బనగానపల్లె, జనవరి12 (ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ వ్యవస్థాపకుడు మైనేని వెంకటరత్నం సేవలు ఎనలేనివని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యప్రకాశ్ కొనియాడారు. ఆదివారం వెంకటరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవినీతిపై అక్రమాలపై పోరాటం సాగిస్తూనే యువ రచయితలకు కళాకారులకు దిక్సూచిగా పనిచేసిన వ్యక్తి వెంకటరత్నం అని కొనియాడారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సుధాకర్, విజయకుమార్, కృష్ణయ్య, పూజారి శ్రీనివాసులు, గోపాల్, సన్నన్న , రమేశ్, చంద్రశేఖర్, మల్లిఖార్జున, లక్ష్మినాయక్ పాల్గొన్నారు.

మూలపెద్దమ్మకు ప్రత్యేక పూజలు

దొర్నిపాడు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డబ్ల్యూ.గోవిందిన్నె గ్రామంలో వెలసిన మూలపెద్దమ్మకు ఆదివారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, చీర సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలిచి వరాలు అందించే అమ్మవారికి పూజలు చేస్తే ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉంటారని మహిళలు నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

25 మంది యువకుల రక్తదానం

ఉయ్యాలవాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పో లీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 25 మంది యువకులు రక్తదానం చేసినట్లు రేనాటి సూర్యచంద్రుల సేవా సమితి అధ్యక్షుడు డీకే బాబు తెలిపారు. జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా వివేకానంద జయంతిని పురస్కరించుకొని నంద్యాల బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమం లో సేవా సమితి సభ్యులు సుబ్బరాయుడు, అబ్దుల్ జిలాని, ఫక్రుద్దీన్, అభినాష్, మూసాని విశ్వనాథరెడ్డి, అంకన్న, హసీన తదితరులున్నారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

శిరివెళ్ల, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : యువత అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇంద్రావతి అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహించిన యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఆదివారం నివాళి అర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ క్రిష్ణమూర్తి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ పట్టణంలో..

పట్టణంలోని వివేకానంద యువజన సేవా సమితి, ఆవుల పుల్లారెడ్డి, విశ్వమానవ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఎంసీ వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, శివప్రసాద్, అంకాల్, చంద్రసేన, అమీర్ బాషా, నారాయణస్వామి, చిరంజీవి పాల్గొన్నారు.

డోన్ రూరల్: డోన్ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కేఎన్ భానుసింగ్, అసోసియేట్ అధ్యక్షుడు సుబ్బరాయుడు, సంఘం నాయకులు గాలయ్య, గోపాల్ రామసుబ్బారెడ్డి, రిటైర్డు ఎస్ఐ మౌలాలి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, పూర్వ జిల్లా గౌరవాధ్యక్షులు బాలు, జన విజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి పాల్గొన్నారు.


చాగలమర్రి ప్రాథమిక పాఠశాలలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్యులు, పూర్వ విద్యార్థులు


బేతంచెర్ల కొత్తబస్టాండు నుంచి పాతబస్టాండు వరకు బైక్ ర్యాలీ


బొడెమ్మనూరులో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న గ్రామస్థులు

చాగలమర్రి: చాగలమర్రి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆర్యవైశ్యులు సత్యనారాయణ, సుబ్బారావు, మేడా ప్రభాకర్, గ్రంథాలయ అధికారి రామచంద్రుడు పూలమాల నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంతారావు, నాయక్, లాలయ్య, ఉపాధ్యాయినిలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్యాపిలి: స్థానిక శ్రీసరస్వతి శిశుమందిరంలో ఆదివారం స్వామివివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు అర్పించారు.కార్యక్రమంలో ప్రధానాచార్యులు రామాంజినేయులు, వాసు, శ్రీను, పార్వతి, చంద్రహాసన్ తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: హిందూ సమాజంలో స్వామి వివేకానంద అడుగు జాడల్లో ప్రతి యువత నడవాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండా అశ్వర్థ నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం పాతబస్టాండులో స్వామి వివేకాంద చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కొత్తబస్టాండు నుంచి పాతబస్టాండు వరకు మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ స్వామి వివేకానందచిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బనగానపల్లె: పట్టణంలోని చింతమానుమఠంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో టీచర్ ఓబుళరెడ్డి, లాయర్ జగన్నాథరెడ్డి, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని హట్టి మునిస్వామి ఆలయంలో వివేకానందుడి జయంతి వేడుకలు దొంతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గురూజీ రామశేషయ్య పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉయ్యాలవాడ: మండలంలోని బోడెమ్మనూరు గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపించారు. గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు రామక్రిష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, గుర్రెడ్డి తదితరులు ఉన్నారు.

కొలిమిగుండ్ల: సమాజంలో యువత స్వామి వివేకానంద అడుగు జాడల్లో నడవాలని సీపీఎం నాయకులు దావీదు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు.



యర్రగుంట్లలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఇంద్రావతి